## ఫుట్‌పాత్‌పై వ్యక్తి మృతి

కాచిగూడ, మార్చి 4: అనారోగ్యంతో ఫుట్‌పాత్‌పై గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ ఎస్సై డి.సుభాష్ కథనం ప్రకారం.. గుర్తు తెలియని ఓ వ్యక్తి (45) కాచిగూడ రైల్వేస్టేషన్ సమీపంలోని పరీవార్ హోటల్ ఫుట్‌పాత్‌పై అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. మృతుడి ఒంటిపై గోధుమ రంగు చొక్కా, నలుపు రంగు ప్యాంట్ ఉన్నదని తెలిపారు. వివరాల కోసం 8712660542లో సంప్రదించాలని ఎస్సై సూచించారు.

## కత్తితో దాడి..

ఎర్రగడ్డ, మార్చి 4: గదిలో నిద్రిస్తున్న ఇద్దరు యువకులపై ఓ వ్యక్తి కత్తితో దాడి చేశాడు. ఈ ఘటన బోరబండ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఇద్దరు యువకులు ఎర్రగడ్డలోని ఓ అద్దె ఇంట్లో ఉంటూ.. రోజువారీ పని చేసుకుంటున్నారు. ఆదివారం రాత్రి వారు గదిలో నిద్రిస్తుండగా.. గుర్తు తెలియని ఓ వ్యక్తి కత్తితో దాడి చేశాడు. తప్పించుకునే ప్రయత్నంలో ఆ ఇద్దరు యువకులకు స్వల్ప గాయాలయ్యాయి. బాధితులు సోమవారం బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టారు.

## బాలికను వేధిస్తున్న యువకుడిపై కేసు

సైదాబాద్, మార్చి 4 : బంధువుల పెండ్లిలో పరిచయమైన ఓ అమ్మాయితో చాటింగ్ చేసి.. డబ్బులు, బంగారం ఇవ్వకుంటే ఫొటోలను సోషల్ మీడియాలో పెడతానంటూ బ్లాక్ మెయిల్ చేస్తున్న యువకుడిపై సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ నవీన్ కథనం ప్రకారం... నెల రోజుల కిందట సైదాబాద్‌కు చెందిన ఓ బాలిక (17) కుటుంబ సభ్యులతో కలిసి బోయిన్‌పల్లిలో జరిగిన ఒక పెండ్లికి వెళ్లింది. బంధువులందరూ పెండ్లి వేడుకల్లో ఉన్న సమయంలో మహ్మద్ సుమైర్ అనే యువకుడు బాలికను పరిచయం చేసుకొని.. ఫోన్ నంబర్‌ను ఇవ్వాలని బలవంతం చేశాడు. ఆమె ఇవ్వకపోవడంతో బంధువుల పిల్లల ద్వారా ఫోన్ నంబర్, ఇంటి అడ్రస్‌ను తెలుసుకున్నాడు. అప్పటి నుంచి ఫోన్, ఇన్‌స్టాగ్రామ్‌లో చాటింగ్ చేస్తూ, ఇంటి పరిసరాల్లో సంచరించడం మొదలుపెట్టాడు. శుక్రవారం అర్ధరాత్రి ఇంటికి వచ్చి బాలికను మానసికంగా హింసించాడు. ఆ తర్వాత ఇన్‌స్టాగ్రామ్, ఫోన్‌లో వేధించడం మొదలు పెట్టి.. బంగారం, డబ్బును ఇవ్వాలని.. లేకుంటే ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియాలో బహిర్గతం చేస్తానంటూ బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు. ఒకవేళ బాలిక పెండ్లి చేసుకుంటే అక్కడికి కూడా వచ్చి పెండ్లిలో తన వద్ద నున్న ఫొటోలను బహిర్గతం చేస్తానని హెచ్చరించాడు. ఇందుకు తన ఇంటికి రావాలని.. లేకుంటే డబ్బులు, బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో ఆదివారం రాత్రి బాధితురాలు ఎవరికీ చెప్పలేక.. మానసికంగా బాధపడుతూ ఏడుస్తున్న విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు.. ఆమెను ప్రశ్నించడంతో విషయం చెప్పింది. తమ కూతురు పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా.. ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియాలో పెడతానని బ్లాక్ మెయిల్ చేస్తున్న యువకుడిపై తగిన చర్యలు తీసుకోవాలని, తమకు రక్షణ కల్పించాలని కోరుతూ ఆమె కుటుంబ సభ్యులు సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టామని ఎస్ఐ నవీన్ తెలిపారు.

### ఉపాధ్యాయురాలితో అసభ్యంగా ప్రవర్తించిన..

## పాఠశాల ఇన్‌చార్జిపై కేసు నమోదు

మన్సూరాబాద్, మార్చి 4: ఉపాధ్యాయురాలితో అసభ్యంగా ప్రవర్తిస్తూ.. వేధింపులకు పాల్పడుతున్న ఓ ప్రైవేట్ పాఠశాల ఇన్‌చార్జిపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్‌లోని శివగంగకాలనీ, రోడ్డు నం. 1లో ఉన్న ఓ ప్రైవేట్ హైస్కూల్లో ఓ మహిళ ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నది. ఆ పాఠశాల ఇన్‌చార్జిగా ఉన్న నాగరాజు కొంత కాలంగా ఆమెను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నాడు. నాగరాజు ఆదివారం రోజు ఆ మహిళా ఫ్యాకల్టీని తన క్యాబిన్‌లోకి పిలిచి.. అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో ఆమె ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఉపాధ్యాయురాలి ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

### అక్రమ దందా అంటూ..

# డిజిటల్ లాక్!

- స్కైప్, వాట్సాప్ ఇంటర్వ్యూ అంటూ హడావుడి
- బాధితులను ఒత్తిడికి గురిచేస్తూ బ్యాంకు ఖాతాలు లూటీ
- అలాంటి కాల్స్‌కు పట్టించుకోకండి
- పోలీసుల సూచన

### సీబీఐ, కస్టమ్స్, ఐటీ అంటూ బెదిరింపులు



సిటీబ్యూరో, మార్చి 4 (నమస్తే తెలంగాణ): మీ పేరుతో అక్రమ దందా నడుస్తుంది.. మేము సీబీఐ అధికారులం.. మిమ్మల్ని వెంటనే ఇంటర్వ్యూ చేయాలి.. అంటూ అమాయకులను డిజిటల్ లాక్ చేస్తున్న సైబర్‌నేరగాళ్లు.. బాధితుల బ్యాంకు ఖాతాలు లూటీ చేస్తున్నారు. ఢిల్లీ, ముంబై నుంచి సీబీఐ, కస్టమ్స్, ఐటీ, సైబర్‌క్రైమ్, క్రైమ్ బ్రాంచ్ పోలీసులమంటూ అమాయకులను బెంబేలెత్తిస్తున్నారు. నిజమా..! అది అబద్ధమా? అని ఆలోచించేలోపే.. మీ అరెస్టు తప్పదంటూ.. గడగడలాడిస్తున్నారు. భయంతో సైబర్‌నేరగాళ్లు వేసిన వలకు చిక్కుతున్నారు. ఆ తరువాత ఇంటర్వ్యూ అంటూ బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించి.. బాధితుల బ్యాంకు ఖాతాలను లూటీ చేస్తున్నారు.

### భయపడితే.. అంతే..!

ఏ పోలీసు అధికారైనా.. మీరు నేరం చేశారంటూ స్కైప్, వాట్సాప్‌లో విచారణ చేయాలంటూ అడగరు. గుర్తుతెలియని వ్యక్తులు పోలీసులమంటూ చెప్పుకొని.. ఇంటర్వ్యూ చేస్తామంటే భయపడకుండా ఫోన్ కట్ చేయండి.. వాళ్లు చేసేది ఏమి ఉండదు.. భయపడే వారినే భయపెట్టిస్తారు.. తప్పు చేయనప్పుడు ధైర్యంగా ఉండాలి.. సైబర్‌నేరగాళ్లు పోలీసుల వేషంతో పెట్టే ఒత్తిడికి చాలా మంది తలొగ్గడం ఆందోళన కలిగిస్తున్నది. సీబీఐ అధికారులమంటూ వీడియో కాన్ఫరెన్స్‌లోకి వచ్చి.. ఇతర మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు అక్కడ పెట్టి క్లోజ్ చేయండంటూ సూచిస్తున్నారు. మీ ఆధార్‌కార్డు ఇవ్వండి, మీ బ్యాంకు ఖాతా వివరాలు ఇవ్వండి.. అన్ని తనిఖీ చేస్తున్నామంటూ.. సినీ ఫక్కీలా హడావుడి చేస్తుంటారు. మేం చెప్పినట్లు మీరు సహకరించకపోతే వెంటనే మిమ్మల్ని అరెస్ట్ చేసి ఢిల్లీ, ముంబైకి తరలించాల్సి వస్తుంది.. అంటూ బెదిరిస్తున్నారు. ఇప్పుడే సీబీఐ హెడ్‌క్వార్టర్స్ నుంచి హైదరాబాద్‌లో ఉండే సీబీఐకి సమాచారమిస్తాం.. వాళ్లు మీ ఇంటికి అరగంట వ్యవధిలోనే వచ్చేస్తారు.. అందరి ముందు మీ అక్రమ దందాలు బయటపెడతారని బెదిరిస్తారు. ఈ విషయాన్ని ఎవరికీ చెప్పుకోలేక కొందరు మదనపడుతున్నారు. ఈ సమయంలోనే కొందరు బాధితులు వారి బ్యాంకు ఖాతాలన్నీ సైబర్‌నేరగాళ్ల చేతికి ఇచ్చి మోసపోతున్నారు. ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ప్రతిరోజు ఇలాంటి ఘటనలు వెలుగుచూస్తున్నాయి.

### అందరూ దొంగలే..

మీ పేరుతో వచ్చిన పార్సిళ్లు కొరియర్స్‌లో డ్రగ్స్.. ఇతర నిషేధిత వస్తువులు వెళ్తున్నాయి.. వచ్చాయి.. అంటూ ఎవరైనా ఫోన్ చేస్తే.. మీ ఇష్టం మొచ్చింది చేసుకోండి.. మాకు సంబంధం లేదు.. అని చెబుతూ.. తేలికగా తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. మీ వెంటపడి ఫోన్ చేసేవారి నంబర్లను బ్లాక్ చేయాలని, ఇంటర్వ్యూల పేరుతో వీడియో కాల్స్ చేస్తే తేలికగా తీసుకోవాలని పోలీసు అధికారులు సూచించారు. వాళ్లు పోలీసులు కారని, దొంగలని గుర్తించుకొని.. ధైర్యంగా ఉండాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు.

### అనుమానాస్పద స్థితిలో

## యువతి మృతి

### రామోజీ ఫిలిం సిటీలో ఘటన

పెద్ద అంబర్‌పేట, మార్చి 4: పనిచేస్తున్న చోటే నాలుగో అంతస్తు పైనుంచి దూకి ఓ ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తున్నది. ఈ ఘటన అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని రామోజీ ఫిలిం సిటీలో సోమవారం జరిగింది.



పోలీసుల కథనం ప్రకారం.. హయత్‌నగర్ కుంట్లూరుకు చెందిన ఎర్రగొల్ల శ్రీనివాస్‌కు పదేండ్ల కిందట సాయికుమారి (34) తో పెండ్లి జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. సాయికుమారి తొమ్మిదేండ్లుగా రామోజీ ఫిలిం సిటీలోని కాల్‌సెంటర్‌లో ఉద్యోగం చేస్తున్నది. ఎప్పటిలాగే సోమవారం ఉదయం 6 గంటల షిఫ్ట్‌లో పనిచేసేందుకు రామోజీ ఫిలిం సిటీకి సంస్థకు చెందిన బస్సులో వెళ్లింది. ఈనాడు భవనంలోని నాలుగో అంతస్తు పైనుంచి కిందపడి చనిపోయింది. హెచ్ఆర్ విభాగం నుంచి వచ్చిన సమాచారంతో అక్కడికి చేరుకున్నానని..సాయికుమారి చనిపోయి కనిపించిందని ఆమె భర్త శ్రీనివాస్ తెలిపారు. రెండ్రోజులుగా ఆఫీసులో పని ఒత్తిడి పెరిగిందని సాయికుమారి తెలిపినట్టుగా ఆయన చెప్పారు. ధైర్యంగా ఉండాలని చెప్పి.. ఆదివారం సాయంత్రం బయటకు వెళ్లి వచ్చామని, ఇంతలోనే ఇలా జరిగిందని వాపోయారు. భార్య చావుకు కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు తెలిపారు.

# ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం.. లైంగికదాడి

### ఇద్దరు యువకులపై కేసు నమోదు

మన్సూరాబాద్, మార్చి 4: ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ యువతిని పరిచయం చేసుకున్న యువకుడు.. ఆమెను మాయమాటలతో మభ్యపెట్టి ద్విచక్ర వాహనంపై ఇంటి వద్ద వదిలి వస్తానని నమ్మబలికాడు. మార్గ మధ్యలో హోటల్‌కు తీసుకువెళ్లి.. మత్తు మందు ఇచ్చి మరో యువకుడితో కలిసి లైంగికదాడికి పాల్పడ్డాడు. చెప్పినట్లు వినకపోతే తమ వద్ద ఉన్న యువతి నగ్న చిత్రాలను బయట పెడతానంటూ వేధింపులకు గురి చేయడంతో ఆమె బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరగడంతో.. బోరబండ పోలీసులు జీరో ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసి.. కేసును ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. ఎల్బీనగర్ పోలీసుల కథనం ప్రకారం.. రామంతాపూర్‌లోని ఓ కళాశాలలో డిగ్రీ చదువుతున్న యువతి (19) ఎల్బీనగర్‌లో కుటుంబసభ్యులతో కలిసి ఉండేది. సదరు యువతికి ఇన్‌స్టాగ్రామ్‌లో ఆదిత్య (19) పరిచయమయ్యాడు. ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడటంతో.. అతడు తరచూ యువతి చదువుకునే రామంతాపూర్‌లోని కళాశాల వద్దకు వెళ్లి కలిశాడు. గతేడాది ఏప్రిల్ 3న రామంతాపూర్‌లోని కళాశాల వద్దకు వెళ్లి.. సదరు యువతిని బైకుపై ఎల్బీనగర్ కామినేని సమీపంలోని మారుతి రెసిడెన్సీకి తీసుకొచ్చాడు. తాగునీటిలో మత్తు మందు కలిపి ఇచ్చాడు. స్పృహ కోల్పోయిన యువతిపై ఆదిత్య, అతడి స్నేహితుడు ప్రణవ్ లైంగికదాడికి పాల్పడ్డారు. భయపడిన యువతి ఈ విషయాన్ని ఎవరికీ చెప్పకుండా గోప్యంగా ఉంచింది. ఇదిలా ఉండగా.. రెండు నెలల కిందట యువతి కుటుంబసభ్యులు తమ మకాంను బోరబండ, కళ్యాణ్‌నగర్‌కు మార్చారు. ఆ యువతి స్థానికంగా ఉండే ఓ మార్ట్‌లో క్యాషియర్‌గా పని చేస్తున్నది. యువతి ఆచూకీ తెలుసుకున్న ఆదిత్య.. ఆమె పని చేసే మార్ట్ వద్దకు వచ్చి తాను చెప్పినట్లు వినకపోతే తన వద్ద ఉన్న నగ్న చిత్రాలను బయట పెడతానంటూ వేధింపులకు పాల్పడ్డాడు. ఆదిత్యతో పాటు ప్రణవ్ సైతం తరచూ ఫోన్‌లో వేధింపులకు గురి చేయడంతో ఆమె ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపింది. ఆదివారం సదరు యువతి బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బోరబండ పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరగడంతో.. కేసును ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### ఫ్రాడ్ కాల్.. మెసేజ్‌లు వస్తే..

## 1930కి ఫిర్యాదు చేయండి

### సైబర్‌క్రైమ్ పోలీసుల సూచన

సిటీబ్యూరో, మార్చి 4 (నమస్తే తెలంగాణ): మీకు మోసగాళ్లు ఫోన్ చేస్తున్నారా..? వచ్చిన ఫోన్ కాల్, మెసేజ్, వాట్సాప్ మెసేజ్‌లు ఫ్రాడ్ అని భావిస్తున్నారా..? అయితే, వెంటనే సంచార్‌సాతి (https://sancharsaathi.gov.in/) వెబ్‌సైట్‌కు వెళ్లి ఫిర్యాదు చేయండి. ఫ్రాడ్ కాల్స్‌ను ఎక్కడికక్కడే అడ్డుకోవడంతో సైబర్‌నేరాలను తగ్గించేందుకు అవకాశం ఉంటుంది. సైబర్‌నేరాలు జరిగితే వెంటనే 1930కు కాల్ చేయండి, గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేస్తే పోయిన సొమ్మును వెనక్కి తీసుకొచ్చేందుకు అవకాశం ఉంటుందని పోలీసులు.. ప్రజల్లో అవగాహన తీసుకొస్తున్నారు. అయితే, ఫ్రాడ్ జరిగేందుకు అవకాశం ఉన్న నంబర్లు, మీకు వచ్చిన మెసేజ్‌ల స్క్రీన్ షాట్స్‌ను పొందుపరుస్తూ ఈ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేస్తే.. ఆయా ఫ్రాడ్ నంబర్లపై చర్యలు తీసుకుంటారని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు.

### బండరాయితో కొట్టి..

## భార్యను హత్య చేసిన భర్త

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 4: భార్యపై అనుమానం పెంచుకున్న ఓ భర్త.. అతికిరాతకంగా ఆమెను హత్య చేశాడు. ఈ ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పి.మధు కథనం ప్రకారం.. హయాత్‌నగర్‌కు చెందిన అమృత్ లాల్ సాహూ(43), మధుబాయి(29) దంపతులు. వీరికి ఒక పాప. బతుకు దెరువు కోసం శాస్త్రీపురం ప్రాంతానికి వలస వచ్చి జీవిస్తున్నారు. అమృత్ లాల్ సాహూ మేస్త్రీగా పని చేస్తున్నాడు. మధుబాయి కూలీగా పని చేస్తున్నది. అమృత్ లాల్ సాహూ కొంత కాలంగా భార్యపై అనుమానం పెంచుకున్నాడు. ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగాయి. ఆదివారం రాత్రి కూడా వీరిద్దరి మధ్య గొడవ జరిగింది. అనంతరం మధుబాయి నిద్రపోయిన తరువాత.. బండరాయిని తీసుకొచ్చి ఆమె తలపై వేసి హత్య చేశాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

### అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలి మృతి

బండ్లగూడ, మార్చి 4: అనుమానాస్పద స్థితిలో ఓ వృద్ధురాలు మృతి చెందిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ప్రేమవతి పేట భవానీ కాలనీ నివాసి శారదా దేవి (70) సోమవారం మధ్యాహ్నం బిల్డింగ్ పైనుంచి కింద పడింది. దీంతో తీవ్రగాయాలైన ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి వచ్చారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.



తాళ్లగడ్డ ప్రధాన రోడ్డులో ఉన్న ప్రభుత్వ స్థలంలో పూర్తిగా రోడ్డు ముందుకు జరిగి నిర్మించిన షట్టర్లు

## ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు

### ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు

కార్వాన్, మార్చి4: తాళ్లగడ్డలోని ప్రధాన రోడ్డులో ఉన్న ప్రభుత్వ భూమిలో కొందరు నాయకులు అక్రమ నిర్మాణాలు చేపట్టి, ఆ స్థలాన్ని కబ్జా చేశారంటూ స్థానిక బీజేపీ నాయకుడు గురజాల శివ్‌రాజ్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాళ్లగడ్డలోని ప్రధాన రోడ్డులో దాదాపు 5 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉన్నదని, గతంలో కూడా ఈ స్థలంలో కొందరు వ్యక్తులు నిర్మాణాలు చేపట్టగా.. అప్పటి ఆసిఫ్‌నగర్ రెవెన్యూ అధికారులు ఆ నిర్మాణాలను కూల్చివేశారని తెలిపారు. ఈ స్థలాన్ని ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డును కూడా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అయితే, గత పదేండ్లుగా ఎలాంటి అలికిడి చేయని సంబంధిత వ్యక్తులు.. గత ఆరు నెలల నుంచి స్థలం చదును చేయడంతో పాటు నిర్మాణాలు కూడా పూర్తి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థలంలో ఉన్న పెద్ద గుట్ట రాళ్లను కూడా తొలగించి, ఆ స్థలాన్ని ప్లాట్లుగా విభజించి విక్రయించారన్నారు. ఈ ప్రభుత్వ స్థలంలో గతంలో ఎవరైనా నిర్మాణాలు చేపడితే అడ్డుకున్న రెవెన్యూ అధికారులు.. ఈసారి మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్, ఆర్డీఓతో పాటు కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డికి కూడా ఫిర్యాదు చేసినట్లు శివ్‌రాజ్ యాదవ్ తెలిపారు. రెవెన్యూ అధికారుల అండదండలతోనే కార్వాన్‌లో ప్రభుత్వ స్థలాలు దర్జాగా కబ్జాకు గురవుతున్నాయన్నారు. కార్వాన్‌లో ప్రభుత్వ స్థలాల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

## సినీ ఫక్కీలో మహిళ కిడ్నాప్

### ఆటోలో బలవంతంగా తీసుకెళ్లిన దుండగులు

### కేసు నమోదు చేసిన పోలీసులు

బంజారాహిల్స్, మార్చి 4: అర్ధరాత్రి వేళ ఆటోలో ఓ మహిళను గుర్తుతెలియని వ్యక్తులు సినీ ఫక్కీలో కిడ్నాప్ చేశారు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బాచుపల్లిలో నివాసి, ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థి గుడిపాటి కృష్ణ ఆదివారం రాత్రి తన స్నేహితులు సుమన్, వశిష్ఠ్‌తో కలిసి పాతబస్తీలో ఉన్న స్నేహితుడి సోదరి పెళ్లికి వెళ్లారు. రాత్రి 11.15 సమయంలో బైక్‌పై బంజారాహిల్స్ రోడ్ నం. 1లోని పంజాగుట్ట శ్మశానవాటిక వైపు నుంచి కేబీఆర్ పార్కు రూట్లో వెళ్తున్నారు. అదే సమయంలో వారి పక్క నుంచి వెళ్తున్న ఓ ఆటోలో ఉన్న మహిళ కాపాడండి.. అంటూ గట్టిగా కేకలు వేసింది. దీంతో ఆటోలోకి చూడగా.. వెనుక సీటులో కూర్చున్న ఓ మహిళను పక్కనే కూర్చొని ఉన్న ఓ వ్యక్తి గట్టిగా పట్టుకోవడంతో పాటు ఆమె నోరు మూసేందుకు ప్రయత్నిస్తున్న దృశ్యం కనిపించింది. ఆ ఆటో పక్కనే బైక్‌పై మరో వ్యక్తి వారిని అనుసరిస్తూ.. ఆమె నోరు మూసేయ్ అంటూ చెప్పడం వారికి కనిపించింది. దీంతో ఆ మహిళను కిడ్నాప్ చేసేందుకు యత్నిస్తున్నట్లు గుర్తించిన కృష్ణ వెంటనే డయల్ 100కు కాల్ చేశాడు. కేబీఆర్ పార్కు వరకు వారిని వెంబడించినా దొరకకపోవడంతో.. కృష్ణ తదితరులు అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. కిడ్నాప్ అయిన మహిళ ఎవరు..? కిడ్నాప్ చేసిన వ్యక్తులు ఎవరు..? అని తేల్చేందుకు పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నారు. మహిళను కిడ్నాప్ చేసిన ఆటో జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ మీదుగా వెళ్లినట్లు తేలడంతో ఆ ప్రాంతంలో గాలింపు చేపట్టారు.

### ఒక్క నెలలో రూ.6.03 కోట్ల

## బంగారం పట్టివేత

శంషాబాద్ రూరల్, మార్చి 4: విదేశాల నుంచి అక్రమంగా బంగారాన్ని తరలిస్తూ గత ఫిబ్రవరిలో పలువురు ప్రయాణికులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పట్టుబడ్డారని, వారి వద్ద నుంచి రూ. 6.03 కోట్ల విలువజేసే బంగారం స్వాధీనం చేసుకున్నామని కస్టమ్స్ అధికారులు తెలిపారు. ఈ వివరాలను కస్టమ్స్ అధికారులు సోమవారం తెలిపారు. విదేశాల నుంచి వస్తున్న కొంత మంది ప్రయాణికులు ఎలాంటి అనుమతి లేకుండా.. అక్రమ మార్గంలో బంగారం తీసుకువస్తుంటారని, ఎయిర్‌పోర్టులో చేపట్టే తనిఖీలు పట్టుబడుతారని తెలిపారు. తనిఖీల్లో పట్టుబడకుండా ఉండేందుకు వేర్వేరు మార్గాల్లో మల ద్వారం, హార్డ్‌వేర్ టూల్స్, మెక్యూరిటీ, కోటెడ్, బ్యాగుల్లో తీసుకువస్తారని పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలలో అక్రమంగా బంగారం తరలిస్తున్న ప్రయాణికుల నుంచి 13.65 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన బంగారం విలువ 6.03 కోట్లు చేస్తుందని వివరించారు. ఈ మేరకు కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

### కుటుంబ కలహాలతో

## ఆత్మహత్య

మారేడ్‌పల్లి, మార్చి 4: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి జీవితంపై విరక్తి చెంది రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. సంగారెడ్డి జిల్లా చేవేళ్ల ప్రాంతానికి చెందిన బి.శివకుమార్ (27) ప్రైవేటు ఉద్యోగి. అతడికి రెండేళ్ల కిందట గాజుల రామారం ప్రాంతానికి చెందిన శైలజతో వివాహమైనది. జీవనోపాధి నిమిత్తం నగరంలోని మల్లాపూర్‌లో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. కాగా, కొద్ది నెలలుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దీపావళి పండగ సందర్భంగా శైలజ తన పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి తీవ్ర మనస్తాపానికి గురైన శివకుమార్ మద్యానికి బానిసై.. తల్లితో గొడవపడి ఆదివారం రాత్రి 12:10 గంటలకు సమయంలో ఇంటి నుంచి బయటకి వెళ్లిపోయాడు. చర్లపల్లి- మౌలాలి సీ క్యాబిన్ వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS
★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

PACKERS & MOVERS
★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

PEST CONTROL
★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-PB

GOLD FINANCE
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

TOURS & TRAVELS
★27/03 - 8 జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు 13 రో॥; ★11/04 - కాశీ, నేపాల్, ముక్తినాథ్ 13 రో॥; ★29/04 - రామేశ్వరం - 22 యా॥, 10 రో॥; ★29/04 - భువనేశ్వర్, గిరిజాదేవి, బైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య; ★11/05 - ఆదికైలాష్ మరియు బద్రి, కేదార్, అష్టవినాయకులు, కర్ణాటక యాత్రలకు సంప్ర॥ భాస్కరరావు, 9848486847. NT-311575
★మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 11/04 - కామాఖ్య; ★12/05, 26/05 - చార్‌ధామ్; ★02/07, 16/07 - నవదేవి అమర్‌నాథ్; ★25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం @ 9908844377. NT-311964

OLD AGE HOME
★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

HOME TUTIONS
★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

PLOT FOR SALE
★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386
★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రెస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836
★కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590
★Two Open Plots 21 & 196 at S.No. 237, Admeasuring 252 Sq.yds. each in NFC Nagar, Near Ghatkesar are for Sale. Interested Parties may Contact: 9052114489, 9866117556. No Agents will be entertained. NT-328053
★Plot for Sale Bhongir, Rajapeta Gandhamala, Mahabubnagar Bothpur, HMDA, YTDA DTCP, Farm Sites. EMI Avl. 9392333567 1 Week only. NT-320385

లాంచింగ్ ఆఫర్
★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

HMDA PLOTS
★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-319744

LAND FOR SALE
★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కొడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558
★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

HOUSE FOR SALE
★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

WANTED
jobs Apply Now!
★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/- సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

WANTED
★సెక్యూరిటీ గార్డ్స్ M/F ASO, కంప్యూటర్ ఆపరేటర్, హౌస్‌కీపింగ్, ఆఫీస్ బాయ్, ఎక్స్ సర్వీస్‌మెన్, సెక్యూరిటీ గార్డ్స్ మియాపూర్. రూమ్ ఫ్రీ. 15-30 వేలు, ఏజ్: 50 ఇయర్స్ లోపు. All ఏరియాస్. ఫోన్: 9030121804. NT-313895
★Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్
★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

CHANGE OF NAME
★I, TUNGANA PRIYANKA, W/o. Kamtam Avinash, R/o. H.No. 1-11-235, Sri Vasavi Shiva Nagar, Kushaiguda, Kapra, ECIL, Medchal-Malkajgiri, Telangana-500 062, have Changed My Name to KAMTAM PRIYANKA for all purposes. NT-10352
★I, KALE SUNDARI BAI, Plot No. C-92, HUDA Colony, Saroornagar, Ranga Reddy District-500 035, After Marriage My Name Changed as GUJJAR SUNDARI SURESH, W/o. Gujjar Suresh Kumar. NT-327953

LOST
★I, BUDIGE NAVEEN KUMAR, S/o. Venkateswarlu, R/o. H.No. 7-293, Sri Ram Nagar, Opp: Market Yard, Ibrahimpatnam-501 506, R.R. Dist. I Lost My Passport No. S1953345. Finders plz. Cont: 9951153413. NT-328072
★I, MOHAMMED FARAAZ UDDIN, S/o. Mohammed Habeeb Uddin, R/o. 8-3-623/A Opp: Law College, Yellareddyguda, Ameerpet, Hyderabad-500 073, T.S. I Lost My Original Passport bearing No. S1977701, I was travelling from Jeddah to Hyderabad in Flight No. SV754 Saudi Airlines on 26-02-2024 while at RGIA after Customs or Baggage Belt I Lost My Passport. If anybody found, please Contact: 8885234651. NT-327954

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, 8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205